## క్లుప్తంగా

### కుటుంబ సలహా కేంద్రం తనిఖీ



**తిరువూరు:** స్థానిక రాజుపేటలోని కుటుంబ సలహా కేంద్రాన్ని తిరువూరు ఆర్డీఓ మాధురి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ కారణాలతో ఈ కేంద్రంలో ఆశ్రయం పొందిన మహిళలు, బాలికలకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు తాత్కాలిక ఆశ్రయం కోసం ఏర్పాటు చేసిన కుటుంబ సలహా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడికి వచ్చేవారికి వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్రంలోని బాలికలకు దుస్తులు పంపిణీ చేశారు. తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సత్యవతి పాల్గొన్నారు.

### స్వామిదాసు పరామర్శ



**పుట్రేల(విస్సన్నపేట):** మండలంలోని పుట్రేల గ్రామానికి చెందిన సోషల్ మీడియా కన్వీనర్ బేతంపూడి గిద్యోనును వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు మంగళవారం పరామర్శించారు. స్టేట్ సోషల్ మీడియాలో గతంలో పనిచేసిన గిద్యోను మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితం కావడంతో స్వామిదాసు పరామర్శించి ధైర్యం చెప్పారు.

### యూటీఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవం

**గంపలగూడెం:** యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. తోటమూల యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షుడిగా పి. విజయబాబు, అధ్యక్షుడిగా పి. ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా పి. వసంతరావు, కె. రజిని, ప్రధాన కార్యదర్శిగా జి. కోటేశ్వరరావు, కోశాధికారిగా పి. కృష్ణయ్యతో పాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

**జి.కొండూరు(మైలవరం):** సమస్యల పరిష్కారానికి నాయీ బ్రాహ్మణులు సంఘటితంగా కృషి చేయాలని నాయీ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు భట్టిప్రోలు నాగేంద్రబాబు అన్నారు. జి.కొండూరులోని సామాజిక భవనంలో మండలంలోని నాయీ బ్రాహ్మణుల సమావేశం మంగళవారం జరిగింది. మండలంలోని నాయీ బ్రాహ్మణులు నూతన సంఘం ఏర్పాటు చేసుకున్నారు. మండల నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా భట్టిప్రోలు నాగేంద్రబాబు, కార్యదర్శిగా ధూళిపాల మాధవ, కోశాధికారిగా భట్టిప్రోలు శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మద్దతు లేక దిగాలు

- అయినకాడికి అమ్ముకుంటున్న రైతులు
- ప్రైవేటు వ్యాపారుల హవా
- అలంకార ప్రాయంగా కొనుగోలు కేంద్రాలు




తిరువూరు మండలం వామకుంట్లలో ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు

**తిరువూరు:** ఖరీఫ్ ధాన్యం కోతలు ముమ్మరంగా జరుగుతున్న దశలో వాతావరణంలో మార్పుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు పంట విక్రయించేందుకు పరుగులు తీస్తున్నారు. తిరువూరు డివిజన్‌లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సుమారు 80 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా, దిగుబడి ఆశాజనకంగా ఉంది. గత వారం రోజులుగా వరి కోతలు జరుగుతుండగా, ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటిలో గోనె సంచులు, తేమ శాతం పరిశీలన యంత్రాలు సరఫరా చేసి, సిబ్బందిని నియమించినప్పటికీ కొనుగోళ్లు జరగట్లేదు.

### ప్రైవేటు వ్యాపారుల హవా..

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి పలు నిబంధనల కారణంగా రైతులు ప్రైవేటు వ్యాపారులకే దిగుబడులను విక్రయిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది లేకపోవడం, ఒకరిద్దరు మాత్రమే ధాన్యం కొనుగోలు విధులు నిర్వర్తిస్తున్న కారణంగా కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కళ్లాల్లోనే ధాన్యం కొనుగోలుకు వ్యాపారులు ముందుకు వస్తుండటం, ధాన్యం సొమ్మును కూడా 2, 3 రోజుల్లో ఇస్తుండటంతో రైతులు వారికే ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. వాతావరణంలో మార్పులతో వేచి చూసే అవకాశం లేకపోవడంతో రైతులు త్వరితగతిన అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు.

### గిట్టుబాటు కాని ధరలు..

రైతుల అవసరాలను ఆసరా చేసుకుని ప్రైవేటు వ్యాపారులు తమ ఇష్టానుసారం ధర నిర్ణయించి విక్రయాలు జరుపుతున్నారు. నెల్లూరు జిల్లా నుంచి వచ్చిన వ్యాపారులు తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం సాధారణ రకం ధాన్యం క్వింటాలు రూ.2,300, 75 కిలోలు రూ.1,725 చొప్పున, ఏ గ్రేడ్ రకం క్వింటాలు రూ.2,320కి, 75 కిలోలు రూ.1,740కి కొనుగోలు చేస్తామని ప్రకటించింది. దీనిలో కూడా తేమ శాతాన్ని బట్టి మద్దతు ధరలో కోత విధిస్తారు. ప్రైవేటు రైతులు 75 కిలోల బస్తా రూ.1,425 చొప్పున, క్వింటాలు ధర రూ.1,800 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. రైతులు సగటున బస్తాకు రూ.300లకు పైగా నష్టపోతున్నప్పటికీ ప్రైవేటు వ్యాపారులకే ధాన్యం విక్రయాలకు మొగ్గు చూపుతున్నారు.



**కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి**

ఖరీఫ్ ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. రైతుసేవా కేంద్రాల్లో కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేశాం. రైతులు ఈ కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రయోజనం పొందాలి.

– మాధురి, తిరువూరు ఆర్డీఓ



**దిగుబడి తగ్గింది**

వరికి తెగుళ్లు సోకడంతో ఈ సీజన్‌లో దిగుబడి గణనీయంగా తగ్గింది. పొట్ట దశలో వైరస్ సోకి తాలుకంకి రావడంతో ఎకరాకు 10 బస్తాలకు పైగా దిగుబడి తగ్గిపోయింది. ధాన్యాన్ని విక్రయించినా ఖర్చులు గిట్టుబాటయ్యే పరిస్థితి లేదు.

– డి. కృష్ణయ్య, వామకుంట్ల, తిరువూరు మండలం



**సిండికేట్‌గా వ్యాపారులు**

ప్రైవేటు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. కళ్లాల్లోని ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేస్తున్న వ్యాపారులు 3, 4 రోజుల్లోనే ధాన్యం సొమ్ము చెల్లిస్తామని చెబుతున్నారు.

– ఏడుకొండలు, వామకుంట్ల, తిరువూరు మండలం

## మారిన వాతావరణంతో రైతుల ఆందోళన



చాట్రాయిలో ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పిన రైతులు

**చాట్రాయి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అన్నదాతల గుండెల్లో గుబులు రేపుతోంది. వాతావరణ శాఖ తుపాను హెచ్చరికల నేపథ్యంలో రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమవడంతో రైతులు ఉరుకులు, పరుగులతో యంత్రాల సాయంతో వరి కోతలు పూర్తి చేస్తున్నారు. కోత అనంతరం పచ్చి ధాన్యాన్ని, రోడ్ల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో ఆరబెట్టుకుంటున్నారు. మండలంలో సుమారు 9 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇప్పటి వరకు 45 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయి. తుపాను ఉధృతంగా ఉంటే ఆరబోసిన ధాన్యం, పొలాల్లోని పంట చేతికి అందుతుందో లేదోనన్న భయాందోళన రైతుల్లో నెలకొంది. ఇప్పటికే సాగు కోసం వేల రూపాయలు ఖర్చు చేశామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ధాన్యం నిల్వ చేసుకోవాలన్నా సరైన సదుపాయం లేకపోవడంతో అంతా ఆరుబయటనే ఉంచాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం మండలంలో గోదాములు నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**ఎ.కొండూరు:** మండలంలోని కోడూరు రైతు కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి టిప్పుసుల్తాన్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సాధారణ రకం (కామన్) క్వింటా రూ.2,300, 75 కిలోల బస్తాకు రూ 1,725, ఎ. గ్రేడ్ రకం క్వింటా రూ. 2,320, 75 కిలోల బస్తా రూ. 1,740గా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని చెప్పారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా గోనె సంచులు సరఫరా చేస్తోందన్నారు. రైతు సేవా కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.

### సీపీఎం మండల కార్యదర్శిగా నాగరాజు

**విస్సన్నపేట:** సీపీఎం మండల కార్యదర్శిగా విస్సంపల్లి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఎం మండల మహాసభ మంగళవారం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు డీవీ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల నాగేంద్రప్రసాద్ సమక్షంలో 11 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు.

### ఇసుక అక్రమ నిల్వల గుర్తింపు



తిరువూరులో ఇసుక అక్రమ నిల్వలను పరిశీలిస్తున్న ఆర్డీఓ మాధురి

**తిరువూరు:** మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లు ఫిర్యాదులు రావడంతో తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తిరువూరు శివారులోని మునుకుళ్ల రోడ్డులో పది టన్నుల ఇసుక అక్రమంగా నిల్వ చేసినట్లు ఆర్డీఓ గుర్తించారు. అర్హులైన లబ్ధిదారులు మాత్రమే ఉచిత ఇసుక తెచ్చుకోవాలని, అనధికారికంగా ఇసుక నిల్వ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



### నేటి నుంచి అభివృద్ధి, ప్రణాళికపై శిక్షణ

**ఇబ్రహీంపట్నం:** మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, జీపీడీపీ 2024–25 తయారీపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం బుధ, గురువారాల్లో ఏర్పాటు చేశామని ఎంపీడీఓ సునీతశర్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు జరిగే శిక్షణలో తొలి రోజు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రేడ్ 1 నుంచి 5 వరకు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలన్నారు. రెండో రోజు డిజిటల్ అసిస్టెంట్లు, వీఓ అధ్యక్షులు సకాలంలో హాజరు కావాలని ఆమె సూచించారు.

### 950 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**తిరువూరు:** తిరువూరు ఎక్సైజ్ సర్కిల్లో మంగళవారం టాస్క్ ఫోర్స్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించి సారా తయారీకి నిల్వ చేసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండాలో 950 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వర్మ తెలిపారు. ఎ.కొండూరు మండలం చీమలపాడులో బెల్టు దుకాణం నిర్వహిస్తున్న భూక్యా రాంబాబు నుంచి ఏడు మద్యం సీసాలను, విస్సన్నపేట మండలం తాతకుంట్లలో బెల్టు షాపు కలిగిన కాలసాని నాగరాజు నుంచి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐలు శేఖర్ బాబు, కృష్ణవేణి, వెంకటకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో లక్ష దీపార్చన



**మునునూరు:** రమణక్కపేటలోని పార్వతీ సమేత శివాలయంలో మంగళవారం పలువురు ముత్తయిదువలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయం వద్ద లక్ష దీపార్చన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండా దుర్గాభవాని, పలువురు మహిళలు పాల్గొన్నారు.

### సభ్యత్వ నమోదు



**చాట్రాయి:** ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ నాయకులు సీహెచ్ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల శాఖ కార్యదర్శి భరత్, ఎస్. రాము, అమరయ్య, మహబూబ్, నరసింహారావు రాంబాబు పాల్గొన్నారు.

### క్రీడా దుస్తులు అందజేత

**జి.కొండూరు(మైలవరం):** మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు దాత సుఖవాసి శ్రీహరి ద్వారా అందజేసిన క్రీడా దుస్తులను కుంటముక్కల ఎంపీటీసీ సందిపాము జయలక్ష్మి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

### శివాలయంలో ప్రత్యేక పూజలు

**విస్సన్నపేట:** స్థానిక గంగాపార్వతి సమేత చంద్రశేఖర స్వామి దేవస్థానం (శివాలయం)లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మహా కుంభాభిషేకం జరిగింది. అనంతరం సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వెంపటి కృష్ణ జనార్దనరావు పర్యవేక్షించారు.

### దివ్యాంగులకు ఫిజియో థెరపీ

**మునునూరు:** ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు ముందడుగు వేసేందుకు వారికి ఆదరణ అవసరమని ఇన్‌చార్జి హెచ్‌ఎం సురేష్ అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ మండల విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ బాలల తల్లిదండ్రులకు రమణక్కపేట మెయిన్ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సురేష్ మాట్లాడుతూ దివ్యాంగ బాలలకు కల్పించాల్సిన సౌకర్యాలు, వసతులు, వారి శారీరక, మానసిక వికాసానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఫిజియో థెరపిస్ట్ ప్రశాంతి ఐదుగురు దివ్యాంగ బాలలకు వైద్య సేవలందించారు. ఇక్కడ చూపిన విధంగా ఇంటి వద్ద చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఐఈఆర్ టీచర్లు డీఎంవీ లక్ష్మీనారాయణరావు, జె. నాగమల్లేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం

**దోనేపూడి శంకర్ విమర్శ**




కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

**తిరువూరు:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. సీపీఐ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలకు ఎటువంటి నిధులు కేటాయించలేదని విమర్శించారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున నివేశన స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని కోరుతూ ఈ నెల 18న అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద అర్జీలు సమర్పించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి నాగుల్‌మీరా, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, తిరువూరు రూరల్, విస్సన్నపేట, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల కార్యదర్శులు వనమాలి, త్యాగరాజు, సాంబశివరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి



ఆర్డీఓ వాణికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

**నూజివీడు:** ముసునూరు మండలం గోగులంపాడులో ఆత్మహత్యకు పాల్పడిన రైతు చెన్ను రాజారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహ విజ్ఞప్తి చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆర్డీఓ మోవిడి వాణిని రైతు సంఘం నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాజారావు కొన్నేళ్లుగా ఏడు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని కూరగాయలు, మొక్కజొన్న సాగు చేపట్టి పెట్టుబడి తిరిగి రాకపోవడంతో దాదాపు రూ.20 లక్షల వరకు అప్పుల పాలయ్యాడని చెప్పారు. దీంతో మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడు రాజారావు వ్యవసాయం కోసం చేసిన బ్యాంకు రుణాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. రైతు సంఘం నాయకులు చలసాని నరేంద్ర, బొప్పుడి రాంబాబు, చాట్ల పుల్లారావు, విగ్నేష్ పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే అభయ లక్ష్యం

**నూజివీడు సీఐ రామకృష్ణ**



అభయ ర్యాలీలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ, విద్యార్థులు

**ఆగిరిపల్లి:** మహిళలపై జరిగే దాడులను అరికట్టి, నేరగాళ్లను నియంత్రించి బాధితులకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా అభయ మహిళా భద్రతను జిల్లా ఎస్పీ ప్రవేశపెట్టారని నూజివీడు సీఐ కొప్పిశెట్టి రామకృష్ణ అన్నారు. ఆగిరిపల్లిలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం అభయ మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ అభయ టీమ్లను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేశారన్నారు. ఎవరైనా ఆపద సమయంలో వెంటనే సాయం కోసం 112 నంబర్‌కు ఫోను ద్వారా సమాచారం అందిస్తే పది నిమిషాల్లో పోలీసులు బాధితుల వద్దకు చేరుకుని భద్రత కల్పిస్తారన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలపై 1098 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు 1930 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ఎస్ఐ శుభశేఖర్, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**విస్సన్నపేట:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తామని లైబ్రేరియన్ పి. భాను మంగళవారం తెలిపారు. 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15న పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న వ్యాస రచన, పాటల పోటీలు, 17న డిబేట్, క్విజ్ పోటీలు, 18న డ్రాయింగ్, 19న ముగ్గుల పోటీలు, 20న బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందని చెప్పారు.

- **జి.కొండూరు(మైలవరం):** జి.కొండూరు శాఖా గ్రంథాలయంలో గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు శాఖా గ్రంథాలయాధికారి వి. జయకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.
- **పెనుగొలను(గంపలగూడెం):** పెనుగొలను శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి జె. శ్రీలత తెలిపారు. విద్యార్థులకు విచిత్ర వేషధారణ, చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన, డిబేట్ వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు.
- **చాట్రాయి:** గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తామని చనుబండ, చాట్రాయి గ్రంథాలయ అధికారులు శ్రీ కాంత్, మణికంఠ మంగళవారం తెలిపారు. పాఠకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## అగ్నిప్రమాదంలో వృద్ధుడి సజీవదహనం



**లక్ష్మీపురం(తిరువూరురూరల్):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటల్లో వృద్ధుడు సజీవదహనమైన ఘటన మండలంలోని లక్ష్మీపురంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన బాలమర్తి ఇస్సాకు(52) కొద్దికాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. లక్ష్మీపురం ఎస్సీ కాలనీలోని తన ఇంటి ఆవరణలో ఉన్న పూరిపాకలో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి ఇస్సాకు మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి తండ్రి లక్ష్మయ్య రెండు కాళ్లు చచ్చుబడి నడవలేని స్థితిలో ఇస్సాకుతోనే కలిసి ఉంటున్నారు. ప్రతి రోజూ కుమారుడు ఇస్సాకుతో కలిసి పూరి గుడిసెలోనే నిద్రించే లక్ష్మయ్య సోమవారం గ్రామంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లడంతో అతనికి ప్రాణాపాయం తప్పింది. తిరువూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం



**వెల్వడం(మైలవరం):** టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన వెల్వడం – గణపవరం అడ్డరోడ్డు వద్ద మంగళవారం జరిగింది. మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి నాగరాజు(54) గణపవరం అడ్డరోడ్డు సమీపంలో పెట్రోల్ బంకు వద్ద పొలం కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటున్నాడు. మంగళవారం ఉదయం మొక్కజొన్న విత్తనాలు నాటేందుకు కూలీలను తీసుకుని తన పొలం వద్ద వదలిపెట్టి తిరిగి మోపెడ్‌పై ఇంటికి వస్తుండగా నూజివీడు వైపు నుంచి మైలవరం వెళ్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో నాగరాజు అదుపు తప్పి రోడ్డుపై పడిపోగా అతనిపై నుంచి టిప్పర్ వెనుక చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెల్వడం నుంచి చంద్రాల వరకు రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రమాదానికి దారితీసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ కె.సుధాకర్ ప్రమాదానికి కారణాలను తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నాగరాజు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, మానసిక దివ్యాంగురాలైన కుమార్తె ఉన్నారు.

### కరపత్రాల ఆవిష్కరణ

**నూజివీడు:** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కె. విగ్నేష్ డిమాండ్ చేశారు. ఈనెల 23న జంగారెడ్డిగూడెంలో నిర్వహించనున్న ఏలూరు జిల్లా మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం విడుదల చేశారు. ఏఐటీయూసీ నూజివీడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వాహన డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని కోరారు. కార్మికులు నాగేశ్వరరావు, ఉమాదేవి, శ్యామల, లక్ష్మి పాల్గొన్నారు.

### ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

**మైలవరం:** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీఓ అనూరాధ అన్నారు. మైలవరం నూజివీడు రోడ్డులోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టు, మోస్టు చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్, టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను మంగళవారం ఎంపీడీఓ అనూరాధ, ఎంఈఓ ఎల్. బాలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉచిత శిక్షణా తరగతులను మహిళలు, యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగావకాశాలు పొందాలన్నారు. శిక్షణలో మెలకువలను నేర్చుకోవాలని చెప్పారు. ట్రస్టుల కోశాధికారులు డి. విజయలక్ష్మి, ఎస్కే అమీర్ హంజా, కార్యదర్శి జూలకంటి ప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చలవాది మధుసూదనరావు, సభ్యులు పాల్గొన్నారు.

# మద్దతు లేక దిగాలు

- అయినకాడికి అమ్ముకుంటున్న రైతులు
- ప్రైవేటు వ్యాపారుల హవా
- అలంకార ప్రాయంగా కొనుగోలు కేంద్రాలు



తిరువూరు మండలం వామకుంట్లలో ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు

**తిరువూరు:** ఖరీఫ్ ధాన్యం కోతలు ముమ్మరంగా జరుగుతున్న దశలో వాతావరణంలో మార్పుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు పంట విక్రయించేందుకు పరుగులు తీస్తున్నారు. తిరువూరు డివిజన్‌లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సుమారు 80 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా, దిగుబడి ఆశాజనకంగా ఉంది. గత వారం రోజులుగా వరి కోతలు జరుగుతుండగా, ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటిలో గోనె సంచులు, తేమ శాతం పరిశీలన యంత్రాలు సరఫరా చేసి, సిబ్బందిని నియమించినప్పటికీ కొనుగోళ్లు జరగట్లేదు.

## ప్రైవేటు వ్యాపారుల హవా..

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి పలు నిబంధనల కారణంగా రైతులు ప్రైవేటు వ్యాపారులకే దిగుబడులను విక్రయిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది లేకపోవడం, ఒకరిద్దరు మాత్రమే ధాన్యం కొనుగోలు విధులు నిర్వర్తిస్తున్న కారణంగా కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కళ్లాల్లోనే ధాన్యం కొనుగోలుకు వ్యాపారులు ముందుకు వస్తుండటం, ధాన్యం సొమ్మును కూడా 2, 3 రోజుల్లో ఇస్తుండటంతో రైతులు వారికే ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. వాతావరణంలో మార్పులతో వేచి చూసే అవకాశం లేకపోవడంతో రైతులు త్వరితగతిన అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు.

## గిట్టుబాటు కాని ధరలు..

రైతుల అవసరాలను ఆసరా చేసుకుని ప్రైవేటు వ్యాపారులు తమ ఇష్టానుసారం ధర నిర్ణయించి విక్రయాలు జరుపుతున్నారు. నెల్లూరు జిల్లా నుంచి వచ్చిన వ్యాపారులు తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం సాధారణ రకం ధాన్యం క్వింటాలు రూ.2,300, 75 కిలోలు రూ.1,725 చొప్పున, ఏ గ్రేడ్ రకం క్వింటాలు రూ.2,320కి, 75 కిలోలు రూ.1,740కి కొనుగోలు చేస్తామని ప్రకటించింది. దీనిలో కూడా తేమ శాతాన్ని బట్టి మద్దతు ధరలో కోత విధిస్తారు. ప్రైవేటు రైతులు 75 కిలోల బస్తా రూ.1,425 చొప్పున, క్వింటాలు ధర రూ.1,800 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. రైతులు సగటున బస్తాకు రూ.300లకు పైగా నష్టపోతున్నప్పటికీ ప్రైవేటు వ్యాపారులకే ధాన్యం విక్రయాలకు మొగ్గు చూపుతున్నారు.



**కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి**

ఖరీఫ్ ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. రైతుసేవా కేంద్రాల్లో కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేశాం. రైతులు ఈ కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రయోజనం పొందాలి.

– మాధురి, తిరువూరు ఆర్డీఓ



**దిగుబడి తగ్గింది**

వరికి తెగుళ్ల సోకడంతో ఈ సీజన్‌లో దిగుబడి గణనీయంగా తగ్గింది. పొట్ట దశలో వైరస్ సోకి తాలుకంకి రావడంతో ఎకరాకు 10 బస్తాలకు పైగా దిగుబడి తగ్గిపోయింది. ధాన్యాన్ని విక్రయించినా ఖర్చులు గిట్టుబాటయ్యే పరిస్థితి లేదు.

– డి. కృష్ణయ్య, వామకుంట్ల, తిరువూరు మండలం



**సిండికేట్‌గా వ్యాపారులు**

ప్రైవేటు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. కళ్లాల్లోని ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేస్తున్న వ్యాపారులు 3, 4 రోజుల్లోనే ధాన్యం సొమ్ము చెల్లిస్తామని చెబుతున్నారు.

– ఏడుకొండలు, వామకుంట్ల, తిరువూరు మండలం

## క్లుప్తంగా

### కుటుంబ సలహా కేంద్రం తనిఖీ



**తిరువూరు:** స్థానిక రాజుపేటలోని కుటుంబ సలహా కేంద్రాన్ని తిరువూరు ఆర్డీఓ మాధురి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ కారణాలతో ఈ కేంద్రంలో ఆశ్రయం పొందిన మహిళలు, బాలికలకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు తాత్కాలిక ఆశ్రయం కోసం ఏర్పాటు చేసిన కుటుంబ సలహా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడికి వచ్చేవారికి వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్రంలోని బాలికలకు దుస్తులు పంపిణీ చేశారు. తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సత్యవతి పాల్గొన్నారు.

### స్వామిదాసు పరామర్శ



**పుట్రేల(విస్సన్నపేట):** మండలంలోని పుట్రేల గ్రామానికి చెందిన సోషల్ మీడియా కన్వీనర్ బేతంపూడి గిద్యోనును వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు మంగళవారం పరామర్శించారు. స్టేట్ సోషల్ మీడియాలో గతంలో పనిచేసిన గిద్యోను మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితం కావడంతో స్వామిదాసు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

### యూటీఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవం

**గంపలగూడెం:** యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. తోటమూల యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షుడిగా పి. విజయబాబు, అధ్యక్షుడిగా పి. ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా పి. వసంతరావు, కె. రజిని, ప్రధాన కార్యదర్శిగా జి. కోటేశ్వరరావు, కోశాధికారిగా పి. కృష్ణయ్యతో పాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

**జి.కొండూరు(మైలవరం):** సమస్యల పరిష్కారానికి నాయీ బ్రాహ్మణులు సంఘటితంగా కృషి చేయాలని నాయీ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు భట్టిప్రోలు నాగేంద్రబాబు అన్నారు. జి.కొండూరులోని సామాజిక భవనంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయీ బ్రాహ్మణుల సమావేశం మంగళవారం జరిగింది. మండలంలోని నాయీ బ్రాహ్మణులు నూతన సంఘం ఏర్పాటు చేసుకున్నారు. మండల నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా భట్టిప్రోలు నాగేంద్రబాబు, కార్యదర్శిగా ధూళిపాల మాధవ, కోశాధికారిగా భట్టిప్రోలు శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### క్రీడా దుస్తులు అందజేత

**జి.కొండూరు(మైలవరం):** మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు దాత సుఖవాసి శ్రీహరి ద్వారా అందజేసిన క్రీడా దుస్తులను కుంటముక్కల ఎంపీటీసీ సందిపాము జయలక్ష్మి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మారిన వాతావరణంతో రైతుల ఆందోళన

**చాట్రాయి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అన్నదాతల గుండెల్లో గుబులు రేపుతోంది. వాతావరణ శాఖ తుపాను హెచ్చరికల నేపథ్యంలో రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమవడంతో రైతులు ఉరుకులు, పరుగులతో యంత్రాల సాయంతో వరి కోతలు పూర్తి చేస్తున్నారు. కోత అనంతరం పచ్చి ధాన్యాన్ని, రోడ్ల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో ఆరబెట్టుకుంటున్నారు. మండలంలో సుమారు 9 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇప్పటి వరకు 45 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయి. తుపాను ఉధృతంగా ఉంటే ఆరబోసిన ధాన్యం, పొలాల్లోని పంట చేతికి అందుతుందో లేదోనన్న భయాందోళన రైతుల్లో నెలకొంది. ఇప్పటికే సాగు కోసం వేల రూపాయలు ఖర్చు చేశామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ధాన్యం నిల్వ చేసుకోవాలన్నా సరైన సదుపాయం లేకపోవడంతో అంతా ఆరుబయటనే ఉంచాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం మండలంలో గోదాములు నిర్మించాలని రైతులు కోరుతున్నారు.


చాట్రాయిలో ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పిన రైతులు

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**ఎ.కొండూరు:** మండలంలోని కోడూరు రైతు కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి టిప్పుసుల్తాన్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సాధారణ రకం (కామన్) క్వింటా రూ.2,300, 75 కిలోల బస్తాకు రూ 1,725, ఎ.గ్రేడ్ రకం క్వింటా రూ. 2,320, 75 కిలోల బస్తా రూ. 1,740గా ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని చెప్పారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా గోనె సంచులు సరఫరా చేస్తోందన్నారు. రైతు సేవా కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.

## ఇసుక అక్రమ నిల్వల గుర్తింపు

**తిరువూరు:** మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లు ఫిర్యాదులు రావడంతో తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తిరువూరు శివారులోని మునుకుళ్ల రోడ్డులో పది టన్నుల ఇసుక అక్రమంగా నిల్వ చేసినట్లు ఆర్డీఓ గుర్తించారు. అర్హులైన లబ్ధిదారులు మాత్రమే ఉచిత ఇసుక తెచ్చుకోవాలని, అనధికారికంగా ఇసుక నిల్వ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.


తిరువూరులో ఇసుక అక్రమ నిల్వలను పరిశీలిస్తున్న ఆర్డీఓ మాధురి

## మద్యం సీసాలు స్వాధీనం

**మైలవరం:** మైలవరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిపిన దాడుల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నామని ఎక్సైజ్ సీఐ జోష్యుల శ్రీనివాస్ తెలిపారు. జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామానికి చెందిన బుద్దవరపు వెంకటరావు అనధికారికంగా మద్యం అమ్ముతుండగా అతని నుంచి 180 ఎంఎల్ మద్యం సీసాలు 6, చెరువు మాధవరం గ్రామానికి చెందిన గంటికోట రాములమ్మ వద్ద 180 ఎంఎల్ మద్యం సీసాలు 6 స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని చెప్పారు. పాత ముద్దాయిలు ఆరుగురిని అదుపులోకి తీసుకుని రెడ్డిగూడెం తహసీల్దార్ సుశీలాదేవి ఎదుట హాజరు పర్చి బైండోవర్ చేశామన్నారు. దాడుల్లో మైలవరం ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ ఎం. దుర్గా ప్రసాదరావు, హెడ్ కానిస్టేబుల్స్ కుమారస్వామి, నాగరాణి, కానిస్టేబుల్స్ రమేష్, సాయి కృష్ణ, సర్వేష్, చెన్నకేశవులు, రాజకుమార్ పాల్గొన్నారు.

## సీపీఎం మండల కార్యదర్శిగా నాగరాజు

**విస్సన్నపేట:** సీపీఎం మండల కార్యదర్శిగా విస్సంపల్లి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఎం మండల మహాసభ మంగళవారం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు డీవీ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల నాగేంద్రప్రసాద్ సమక్షంలో 11 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు.

## ఎన్నికల హామీలు తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం

**దోనేపూడి శంకర్ విమర్శ**



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

**తిరువూరు:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. సీపీఐ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలకు ఎటువంటి నిధులు కేటాయించలేదని విమర్శించారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున నివేశన స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని కోరుతూ ఈ నెల 18న అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద అర్జీలు సమర్పించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి నాగుల్‌మీరా, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, తిరువూరు రూరల్, విస్సన్నపేట, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల కార్యదర్శులు వనమాలి, త్యాగరాజు, సాంబశివరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన


మాట్లాడుతున్న ఎస్ఐ మోహన్

**మైలవరం:** మత్తు పదార్థాలకు బానిసలైన యువత భవిష్యత్ అంధకారమవుతుందని రెడ్డిగూడెం ఎస్ఐ మోహన్ అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వినియోగం వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్య ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్న వ్యక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, కొకైన్, పాన్‌పరాగ్, మత్తు పానీయాల వాడటం వలన ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు, వాడకాలను నిర్మూలించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఆన్‌లైన్ ద్వారా ఎవరితో మాట్లాడుతున్నారు, ఏమి మాట్లాడుతున్నారో గమనించాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు జరిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మశీల, ఉపాధ్యాయులు ప్రకాష్, స్కూల్ కమిటీ చైర్మన్ నమ్మిక శోభన్‌బాబు, సచివాలయ మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**విస్సన్నపేట:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తామని లైబ్రేరియన్ పి. భాను మంగళవారం తెలిపారు. 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15న పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న వ్యాస రచన, పాటల పోటీలు, 17న డిబేట్, క్విజ్ పోటీలు, 18న డ్రాయింగ్, 19న ముగ్గుల పోటీలు, 20న బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందని చెప్పారు.

- **జి.కొండూరు(మైలవరం):** జి.కొండూరు శాఖ గ్రంథాలయంలో గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు శాఖా గ్రంథాలయాధికారి వి. జయకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.
- **పెనుగొలను(గంపలగూడెం):** పెనుగొలను శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి జె. శ్రీలత తెలిపారు. విద్యార్థులకు విచిత్ర వేషధారణ, చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన, డిబేట్ వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు.
- **చాట్రాయి:** గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తామని చనుబండ, చాట్రాయి గ్రంథాలయ అధికారులు శ్రీ కాంత్, మణికంఠ మంగళవారం తెలిపారు. పాఠకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**అక్రమ వినియోగంపై రూ. 4.12 లక్షల జరిమానా**


**ఎ.కొండూరు:** ఎ.కొండూరు మండలంలోని విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ఈ అల్ఫ్రెన్స్, ఈఈ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలో 43 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. 1,670 గృహ సర్వీసులు, 319 వాణిజ్య సముదాయాలు, 135 సర్వీసులకు అదనపు లోడు ఉన్నట్లు గుర్తించి రూ. 4.12 లక్షలు జరిమానా విధించామని విజిలెన్స్ ఎస్ఈ అల్ఫ్రెన్స్, ఈఈ కె. వెంకటేశ్వరులు తెలిపారు. అనధికారికంగా వాడుతున్న తొమ్మిది మందికి రూ. 8,465 జరిమానా విధించామన్నారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే సెల్: 94408 12362, 94408 12363, 83310 14951 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. తనిఖీల్లో నూజివీడు ఈఈ ఎ. సత్యనారాయణ, తిరువూరు డీఈఈ పి. రామకృష్ణ, కంభంపాడు ఏఈ పి. నాగరాజు, నూజివీడు డివిజన్ పరిధిలోని డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## గద్దె కాలువను బాగు చేయించండి

**అధికారులకు రైతుల వినతి**

**పైడూరుపాడు(విజయవాడరూరల్):** వీటీపీఎస్ నుంచి వచ్చే నీరు పొలాలకు అందేవిధంగా గద్దె కాలువను బాగు చేయించాలని పైడూరుపాడు గ్రామ రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పైడూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, కొత్తూరు తాడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ రైతులకు గ్రూపులుగా కాకుండా వ్యక్తిగతంగా వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయాలని, తైవాన్ పంపులు, పీవీసీ పైపులు సబ్సిడీపై అందజేయాలని కోరారు. బుడమేరు వరదల్లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందలేదని పలువురు ఆయన దృష్టికి తీసువచ్చారు. వ్యవసాయాధికారి బి.రంగనాథ్ బాబు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకొంటామని చెప్పారు. ఏడీ బి.వెంకటేశ్వరరావు, పశుసంవర్థక శాఖ సహాయకులు వెంకటరామారావు, శ్రీకాంత్, వ్యవసాయ సహాయకులు మహేష్, సంజయ్, రైతులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో వృద్ధుడి సజీవదహనం



**లక్ష్మీపురం(తిరువూరురూరల్):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటల్లో వృద్ధుడు సజీవదహనమైన సంఘటన మండలంలోని లక్ష్మీపురంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన బాలమర్తి ఇస్సాకు(52) కొద్దికాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. లక్ష్మీపురం ఎస్సీ కాలనీలోని తన ఇంటి ఆవరణలో ఉన్న పూరిపాకలో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి ఇస్సాకు మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి తండ్రి లక్ష్మయ్య రెండు కాళ్లు చచ్చుబడి నడవలేని స్థితిలో ఇస్సాకుతోనే కలిసి ఉంటున్నారు. ప్రతి రోజూ కుమారుడు ఇస్సాకుతో కలిసి పూరి గుడిసెలోనే నిద్రించే లక్ష్మయ్య సోమవారం గ్రామంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లడంతో అతనికి ప్రాణాపాయం తప్పింది. తిరువూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం



**వెల్వడం(మైలవరం):** టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన వెల్వడం – గణపవరం అడ్డరోడ్డు వద్ద మంగళవారం జరిగింది. మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి నాగరాజు(54) గణపవరం అడ్డరోడ్డు సమీపంలో పెట్రోల్ బంకు వద్ద పొలం కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటున్నాడు. మంగళవారం ఉదయం మొక్కజొన్న విత్తనాలు నాటేందుకు కూలీలను తీసుకుని తన పొలం వద్ద వదలిపెట్టి తిరిగి మోపెడ్‌పై ఇంటికి వస్తుండగా నూజివీడు వైపు నుంచి మైలవరం వెళ్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో నాగరాజు అదుపు తప్పి రోడ్డుపై పడిపోగా అతనిపై నుంచి టిప్పర్ వెనుక చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెల్వడం నుంచి చంద్రాల వరకు రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రమాదానికి దారితీసినట్లు స్థానికులు చెబుతున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ కె.సుధాకర్ ప్రమాదానికి కారణాలను తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నాగరాజు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, మానసిక దివ్యాంగురాలైన కుమార్తె ఉన్నారు.

## నేటి నుంచి అభివృద్ధి, ప్రణాళికపై శిక్షణ

**ఇబ్రహీంపట్నం:** మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, జీపీడీపీ 2024–25 తయారీపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం బుధ, గురువారాల్లో ఏర్పాటు చేశామని ఎంపీడీఓ సునీతశర్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు జరిగే శిక్షణలో తొలి రోజు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రేడ్ 1 నుంచి 5 వరకు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలన్నారు. రెండో రోజు డిజిటల్ అసిస్టెంట్లు, వీఓ అధ్యక్షులు సకాలంలో హాజరు కావాలని ఆమె సూచించారు.

## 950 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**తిరువూరు:** తిరువూరు ఎక్సైజ్ సర్కిల్లో మంగళవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించి సారా తయారీకి నిల్వ చేసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండాలో 950 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వర్మ తెలిపారు. ఎ.కొండూరు మండలం చీమలపాడులో బెల్టు దుకాణం నిర్వహిస్తున్న భూక్యా రాంబాబు నుంచి ఏడు మద్యం సీసాలను, విస్సన్నపేట మండలం తాతకుంట్లలో బెల్టు షాపు కలిగిన కాలసాని నాగరాజు నుంచి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు శేఖర్‌బాబు, కృష్ణవేణి, వెంకటకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**విస్సన్నపేట:** స్థానిక గంగాపార్వతి సమేత చంద్రశేఖర స్వామి దేవస్థానం (శివాలయం)లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మహా కుంభాభిషేకం జరిగింది. అనంతరం సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వెంపటి కృష్ణ జనార్దనరావు పర్యవేక్షించారు.

## దివ్యాంగులకు ఫిజియో థెరపీ

**మునునూరు:** ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు ముందడుగు వేసేందుకు వారికి ఆదరణ అవసరమని ఇన్‌చార్జి హెచ్ఎం సురేష్ అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ మండల విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ బాలల తల్లిదండ్రులకు రమణక్కపేట మెయిన్ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. దివ్యాంగ బాలలకు కల్పించాల్సిన సౌకర్యాలు, వసతులు, వారి శారీరక, మానసిక వికాసానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఫిజియో థెరపిస్ట్ ప్రశాంతి ఐదుగురు దివ్యాంగ బాలలకు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఐఈఆర్ టీచర్లు డీఎంవీ లక్ష్మీనారాయణరావు, జె. నాగమల్లేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

**మైలవరం:** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీఓ అనూరాధ అన్నారు. మైలవరం నూజివీడు రోడ్డులోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టు, మోస్టు చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్, టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను మంగళవారం ఎంపీడీఓ అనూరాధ, ఎంఈఓ ఎల్. బాలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉచిత శిక్షణా తరగతులను మహిళలు, యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగావకాశాలు పొందాలన్నారు. ట్రస్టుల కోశాధికారులు డి. విజయలక్ష్మి, ఎస్కే అమీర్ హంజా, కార్యదర్శి జూలకంటి ప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చలవాది మధుసూదనరావు, సభ్యులు పాల్గొన్నారు.